క్లుప్తంగా

డంపింగ్‌యార్డు పరిశీలన



నిజామాబాద్ సిటీ: నగర శివారులోని నాగారంలో ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డును మున్సిపల్ కమిషనర్ మంద మకరందు సోమవారం పరిశీలించారు. మున్సిపల్ సిబ్బంది సేకరించిన చెత్తను, వేరు చేసే విధానాన్ని పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని, తడి చెత్తను ఎరువులుగా తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. డంపింగ్ యార్డు ఇన్‌చార్జి ప్రభు, సానిటరి ఇన్‌స్పెక్టర్లు, జవాన్లు తదితరులు ఉన్నారు.

ఎస్ఎన్ మూర్తి మృతి తీరనిలోటు



ఖలీల్‌వాడి: బోధన్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మాజీ సభ్యుడు గాదే సత్యనారాయణ మూర్తి మృతి తీరని లోటని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. మూర్తి మృతికి సంతాప సూచకంగా సోమవారం నగరంలోని బార్ సమావేశపు హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మూర్తి మృతికి సంతాపం వ్యక్తం చేస్తు తీర్మానం ఆమోదించినట్లు, సోమవారం విధులకు దూరంగా ఉన్నట్లు తెలియజేశారు. ఆయన సేవలను కొనియాడారు. కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, రాజు, వసంత్ రావు, సురేష్, దీపక్, సంగమేశ్వర్‌రావు, కృపాకర్‌రెడ్డి, ఆకుల రమేశ్, మానిక్‌రాజు, మధుసూదన్ రావు, అముదాల సుదర్శన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

16న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సదస్సు



నిజామాబాద్‌అర్బన్: నగరంలో ఈనెల 16న ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాదిగ తెలిపారు. నగరంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల రాష్ట్ర సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సదస్సుకు మందకృష్ణ మాదిగ హాజరై, భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారన్నారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు కనక ప్రమోద్, మైలారం బాలు, తెడ్డు గంగారాం, సురేష్, గంగాధర్, మారుతి, గద్దల రమేష్ పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు

ధర్పల్లి: మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయ ఐదవ వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. ఉత్సవాలు ఈనెల 22వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌యూ పోరాటం



ఆర్మూర్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, శాస్త్రీయ విద్యాసాధన, సమసమాజ స్థాపన కోసం పీడీఎస్‌యూ పోరాటం చేస్తోందని, తాము చేపట్టిన ఉద్యమాలు చాల కీలకమైనవని పీడీఎస్‌యూ పూర్వ నాయకులు పోచన్న, ఎన్.దాసు పేర్కొన్నారు. పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో సోమవారం పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది ఉత్సవాల సన్నాహక సమావేశంరం నిర్వహించారు. ఈ నెల 24న హైదరాబాద్‌లో నిర్వహించే పీడీఎస్‌యూ అర్ధ శతాబ్ది సభను విజయవంతం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం సభ కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు ప్రిన్స్, సూర్యశివాజీ, సాయిరెడ్డి, అబ్దుల్, రవి, సూరిబాబు, బుస్సాపూర్ సాయన్న, గంగాధర్, రాజేష్, కైఫ్, ఫైసల్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.





నగరంలో దుర్గామాత శోభాయాత్రలో బోనాలు ఎత్తుకొని కోలాటం ఆడుతున్న మహిళలు.. దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

వైభవంగా దుర్గమ్మ శోభాయాత్ర

నిజామాబాద్ రూరల్: నగరంలోని కోటగల్లిలోగల మార్కండేయ మందిరం వద్ద దుర్గాదేవి నిమజ్జన శోభాయాత్ర సోమవారం వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ పాల్గొని, మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారికి అర్చకులు పూర్ణకుంభంతో, డప్పువాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి విగ్రహం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. జెండా ఊపి దుర్గాదేవి శోభయాత్రను ప్రారంభించారు. ఆలయ కమిటీ పెద్దలు వారిని సన్మానించారు. శోభాయాత్రలో సంప్రదాయ నృత్యాలైన కోలాటం, బోనాల ఊరేగింపు, నాందేడ్ బ్యాండ్, ఒగ్గుడోలు, కేరళ వాయిద్యాం, పంజాబీ డోలు, దేవతామూర్తుల వేషధారణలు, కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సహకార సంఘం చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్‌గౌడ్, కమిటీ సభ్యులు సిరిగాద ధర్మపురి, ఎస్ఆర్ సత్యపాల్, బీమర్తి రవి, గుజ్జెటి వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

సిరికొండ: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దుర్గమ్మ నిమజ్జనం సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఈసందర్భంగా అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. యువకులు నృత్యాలతో హోరెత్తించారు. అనంతరం విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు.



దోలు వాయిస్తున్న నాందేడ్ కళాకారులు



సిరికొండలో శోభాయాత్రలో పాల్గొన్న యువకులు



అమ్మవార్ల వేషధారణలో కళాకారులు

గురుద్వారా పూజారులకు వేతనాలు ఇవ్వాలి





పీసీసీచీఫ్‌కు వినతిపత్రం ఇస్తున్న సిక్కు నాయకులు.. జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు

నిజామాబాద్ సిటీ: సిక్కుల ప్రార్థనామందిరాలైన గురుద్వారాలలో పూజలు చేసే గ్రాంథీస్, రాగీస్‌లకు నెలనెలా వేతనాలు ఇవ్వాలని సిక్కు నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం నగరంలో పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. అన్ని ఆలయాల్లో పూజలు చేసేవారికి వేతనాలు ఇచ్చిన విధంగా గురుద్వారాలో పూజలు చేసేవారికి కూడా వర్తింపజేయాలని కోరారు. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నాయకులు సర్దార్ నరేందర్ సింగ్, సర్దార్ దిల్‌రాజ్ సింగ్, సర్దార్ మహేందర్ సింగ్, సర్దార్ దీప్‌సింగ్, సర్దార్ మిథున్ సింగ్, సర్దార్ అనంత్ సింగ్, సర్దార్ సుక్కు సింగ్ ఉన్నారు.

నిధులను కేటాయించాలి..

జిల్లా కేంద్రంలోని నాగారం బహుజన కాలనీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కాలనీవాసులు కోరారు. ఈమేరకు వారు సోమవారం నగరంలోని కాంగ్రెస్‌భవన్‌లో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌ను కలసి, సమస్యను విన్నవించారు.అనంతరం జ్ఞాపికను బహూకరించారు. నాయకులు నరాల రత్నాకర్, కాలనీవాసులు పాల్గొన్నారు.



మహేశ్ కుమార్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నేతలు

సిరికొండ: జిల్లా కేంద్రంలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సోమవారం సర్పల్లితండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు చందర్‌నాయక్ సన్మానించారు. అలాగే దసరా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకుడు రాజేందర్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ ఎండీని కలిసిన 'మంచాల'



సుభాష్‌నగర్: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్‌ను సోమవారం హైదరాబాద్‌లో మంచాల శంకరయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మంచాల జ్ఞానేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. జ్ఞానేందర్ తన సేవలను ఆయనకు వివరించగా, అభినందించారు. ట్రస్ట్ సేవలను ఆర్టీసీలో వినియోగించుకుంటామని సజ్జనార్ తెలిపినట్లు జ్ఞానేందర్ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ హాకీ పోటీలకు తూంపల్లికి చెందిన ఐదుగురు క్రీడాకారులు ఎంపికైనట్లు జెడ్పీహెచ్ఎస్ పీడీ నాగేష్ తెలిపారు. ఆర్మూర్‌లో సోమవారం నిర్వహించిన సీనియర్ మెన్ జిల్లా జట్టు ఎంపిక పోటీల్లో అగ్గు మనోజ్, పొడెండ్ల రంజిత్, తోయేటి గోపాల్, లావుడ్య వినోద్, బానావత్ నితిన్ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ వీరిని అభినందించారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



ఆర్మూర్‌టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్స్ వెంటనే విడుదల చేయాలని యుఎస్ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజు డిమాండ్ చేశా రు. ఆర్మూర్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేట్ కళాశాలలో స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదువుతున్న విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారేరకంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. నాయకులు మహేష్, గణేష్ ఉన్నారు.

హరితహారం మొక్కలపై పట్టింపేది?



ఖానాపూర్ వెళ్లే రోడ్డు పక్కన ఎండిపోతున్న మొక్కలు

- నీరందక ఎండిపోతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్ రూరల్: ఖానాపూర్ ఒకటో డివిజన్ పరిధిలోగల రోడ్డు పక్కన నాటిన హరితహారం మొక్కలు నీరు లేక ఎండిపోతున్నాయి. గత ప్రభుత్వం హరితహారం కింద ఖానాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు వెంబడి దాదాపు ఐదు వందల మొక్కలు నాటారు. కానీ వాటిని సంరక్షించేవారు లేక మొక్కలు చనిపోతున్నాయి. కొన్ని మొక్కలు కురిసిన వర్షానికి కొత్తగా ఇగురు వస్తున్నాయి. ఖానాపూర్, గూపన్‌పల్లి, ముబారక్‌నగర్, గంగాస్థాన్ ఫేజ్1, 2 మారుతీ నగర్‌లలో మొక్కలు ఎక్కువశాతం ఎండిపోతున్నాయి. అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే మొక్కల పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడంతో పలుచోట్ల మొక్కలు ఎదగలేకపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాల్సిన మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంపై ప్రకృతి ప్రేమికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలకు నిత్యం నీటిని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిత్యం నీటిని అందించాలి

ఖానాపూర్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు నీరందక ఎండిపోతున్నాయి. మున్సిపల్ అధికారులు పట్టించుకొని ట్యాంకర్ల ద్వార మొక్కలకు నీరు అందించాలి. మొక్కల చుట్టు ఉన్న అపరిశుభ్రతను, పిచ్చి మొక్కలను తొలగిస్తే మొక్కలు ఎదుగుతాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించాలి.

–కోర్వ రాజేంద్ర ప్రసాద్, ఖానాపూర్

ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తాం

ఆర్మూర్: వినియోగదారుల సమస్యల పరిష్కారానికి వినియోగదారుల సంఘాలతో కలిసి ఆహార భద్రత కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆర్మూర్ ఇన్‌చార్జి తహసీల్దార్ హరీష్ కుమార్ అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వస్తు, సేవల నాణ్యత ప్రమాణాల ఉత్సవాల్లో భాగంగా వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. వస్తువుల నాణ్యతే కాకుండా సేవలు, ఆహార పదార్థాల నాణ్యత పరిరక్షణలో ఆర్మూర్ అధికార యంత్రాంగం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. వినియోగదారుల సంక్షేమ సమితి ప్రతినిధులు అనిల్ కుమార్, వర్మ, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కళాశాలల బంద్‌కు సహకరించండి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాలల నిరవధిక బంద్‌కు తల్లిదండ్రులు, విద్యార్థులు సహకరించాలని ప్రిన్సిపాల్ గంగాధర్ కోరారు. ప ట్టణంలోని వివిధ డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్‌లు, అధ్యాపకులు, సోమవారం ఉషోదయ డిగ్రీ కళాశాల ఎదుట ధర్నా నిర్వహించి నిరస న వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్స్, ఉపకార వేతనాలు చెల్లించక పోవడంతో కళాశాలల నిర్వహణ భారమౌతుందని, అధ్యాపకులకు వేతనాలు ఇవ్వలేక, కిరాయిలు కట్టలేక యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. శ్రీనివాస రాజు, సూర్యప్రకాష్, సాయిరెడ్డి, జావిద్ పాల్గొన్నారు.

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట





మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న బాడ్సి గ్రామస్తులు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- నగరంలో పట్టభద్రుల ఓటు హక్కు నమోదు ప్రారంభం

నిజామాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యారంగానికి పెద్దపీత వేసిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన ఎన్ఎస్‌యూఐ యూత్ కాంగ్రెస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలో జరుగనున్న నేపథ్యంలో నాలుగు జిల్లాలకు కలిసి దాదాపు 5లక్షల పట్టభద్రుల ఓటర్లు ఉన్నారని వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పట్టభద్రుల ఓటు హక్కును నమోదు ప్రక్రియను ప్రారంభించారు. అనంతరం పట్టభద్రులకు ఓటు హక్కు నమోదు పత్రాలను అందజేశారు. టీపీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, రాష్ట్ర నాయకులు గోపాలం విద్యాసాగర్‌రావు, యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యూఐ నాయకులు రామర్తి గోపి, విక్కియాదవ్, నరేష్, వేణు రాజ్, అమృతాపురం గంగాధర్, ఎల్లయ్య, చిన్నరెడ్డి, సాయిరెడ్డి, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శివలింగం సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయనకు ఎమ్మెల్యే భూపతిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.



నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు జితేందర్‌సింగ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ నాయకులు రాజారెడ్డి, బాపురెడ్డి, రాజేంధర్‌రెడ్డి, శ్రీనివాస్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతివనాన్ని మార్చాలి

మోపాల్: మండలంలోని బాడ్సి గ్రామంలో ఏర్పాటుచేసిన పల్లె ప్రకృతి వనాన్ని వేరే చోటుకు మార్చాలని వీడీసీ ప్రతినిధులు కోరారు. ఈమేరకు వారు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి, వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వీడీసీ ప్రతినిధులు తెలిపారు. పీసీసీ డెలిగేట్ ఎంపీ శేఖర్ గౌడ్, వీడీసీ ప్రతినిధులు, నాయకులు సాయిలు, దశరథ్, మోహన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, రవి, నిమ్మల గంగారెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు





కలిగోట్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలో సోమవారం బతుకమ్మ సంబురాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చారు. గ్రామ ప్రధాన కూడలిలో మహిళలంతా ఒక దగ్గర చేరి బతుకమ్మలు ఆడారు. అనంతరం స్థానిక చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

సమాచారం..

నేడు ఎమ్మెల్యే పర్యటన

ధర్పల్లి: మండలంలో మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న అభివృద్ధి పనుల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుంచి నీటి సహాయకులకు శిక్షణ

మోపాల్: మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లోగల నీటి సహాయకులకు మిషన్ భగీరథ ఆధ్వర్యంలో మంగళవారం నుంచి శనివారం వరకు మండలకేంద్రంలోని రైతు వేదికలో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మిషన్ భగీరథ ఏఈ వినయ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నీటి సహాయకులకు చేతిపంపుల మరమ్మతులు, మోటార్ల మరమ్మతులు, ప్యానెల్ బోర్డు, పైప్‌లైన్ మరమ్మతులు, నీటి నాణ్యత ప్రమాణాలపై శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. మండల పరిధిలోని నీటి సహాయకులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏఈ తెలిపారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	95,600
22 క్యారెట్స్	72,335	– నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	32	50	గాజరుగడ్డ	50	80
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	60	90
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	80	కరివేపాకు	40	70
మెంతికూర	50	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	50	80
పుదీనా	60	90	చిక్కుడుకాయ	50	80
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం(తెలుగు)-10.30 4.25 10.20 దేవర పార్ట్-1 (తెలుగు)- 7.10
స్క్రీన్-2	మా నాన్న సూపర్ హీరో -10.30,4.35 వేట్టయన్(తెలుగు)-1.30 7.30
స్క్రీన్-3	వేట్టయన్ - 10.30,4.20,10.30 మా నాన్న సూపర్‌హీరో - 7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	జిగ్రా(తెలుగు)-12.15 దేవర పార్ట్-1(తెలుగు)- 3.35 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-7.10 మార్టిన్(తెలుగు)-10.10
స్క్రీన్-2	విశ్వం(తెలుగు)-12.35 3.50 7.05 10.20
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)-11.50,8.30,10.00 మార్టిన్(తెలుగు)-3.20
స్క్రీన్ -4	మార్టిన్(తెలుగు)-10.00 మా నాన్న సూపర్ హీరో(తెలుగు)-1.10 జిగ్రా(తెలుగు) -7.20
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	మార్టిన్ (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)